హైదరాబాద్ జోన్
నెక్, చికెన్ ధరలు రూపాయల్లో

టోకు గుడ్లు	రూ. 418
రిటైల్ గుడ్డు	రూ. 4.80
ఫారమ్ కోడి	రూ. 123
డ్రెస్డ్ స్కిన్ చికెన్	రూ. 210
స్కిన్‌లెస్	రూ. 239

Taste the difference! Vencobb FRESH CHICKEN

'విఐ'కి పదేళ్లు సరిపోవు

- బకాయిల భారం నుంచి గట్టెక్కడం కష్టమే
- ఎయిర్‌టెల్, జియో మార్కెట్ వాటాను పెంచుకుంటాయ్: ఫిచ్

న్యూఢిల్లీ : టెలికాం కంపెనీలకు ఉన్న భారీ బకాయిలను చెల్లించేందుకు సుప్రీం కోర్టు పదేళ్ల గడువు ఇచ్చినప్పటికీ, ఇది వొడాఫోన్ ఇండియాకు (విఐ పేరు మార్పు చేసింది) ఈ సమయం సరిపోదని రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ అభిప్రాయం వ్యక్తం చేసింది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్‌లు మాత్రం గట్టెక్కుతాయని, మార్కెట్ వాటాను మరింత పెంచుకోగలవని సంస్థ తెలిపింది. వచ్చే 12 నెలల్లో మరోసారి చార్జీలను కనీసం 20 శాతం పెంచే అవకాశాలు ఉన్నాయి. రుణాలు, వాటాల విక్రయం ద్వారా రూ.25 వేల కోట్లు నిధులను సమీకరించాలని వొడాఫోన్ ఐడియా నిర్ణయించింది. అయితే ప్రస్తుత పోటీ వాతావరణం, కోల్పోతున్న కస్టమర్లను తిరిగి రాబట్టడంలో ఇది ఏ మాత్రం సరిపోదు, ఈ మొత్తం మూలధన వ్యయానికి ఏవిధంగానూ ఉపయోగపడదని రేటింగ్ సంస్థ వెల్లడించింది. 'వొడాఫోన్ ఐడియా బలహీన బ్యాలెన్స్‌షీట్, పరిమిత ఆర్థిక సౌలభ్యం కారణంగా సంస్థ మార్కెట్ వాటాను క్రమంగా కోల్పోతుందని భావిస్తున్నాం' అని ఫిచ్ విడుదల చేసిన నివేదికలో వివరించింది. మరోవైపు సుప్రీం కోర్టు తీర్పు తర్వాత జియో, భారతీ ఎయిర్‌టెల్ సంస్థలు తమ మార్కెట్ వాటాను పెంచుకుంటాయని తెలిపింది.

పరిశ్రమ చార్జీలను పెంచే అవకాశముందని, 4జి ప్లాన్స్ రేట్లు మరింత పెరగనున్నాయని ఏజెన్సీ వెల్లడించింది. వచ్చే 12 నుంచి 18 నెలల్లో జియో, ఎయిర్‌టెల్ రెండూ కలిసి రెవెన్యూ మార్కెట్ వాటాను 70 నుంచి 80 శాతానికి పెంచుకోవచ్చు. ఇదే సమయంలో వొడా ఐడియా 5 కోట్ల నుంచి 7 కోట్ల వరకు సబ్‌స్క్రైబర్లను కోల్పోయే అవకాశముంది, ఇప్పటికే ఈ సంస్థ గత తొమ్మిది త్రైమాసికాల్లో 15.5 కోట్ల వినియోగదారులను కోల్పోయిందని ఫిచ్ వెల్లడించింది. వొడా ఐడియా వినియోగదారుల్లో సగానికి పైగా రిలయన్స్ జియో కైవసం చేసుకుంటే, మిగతా భాగం ఎయిర్‌టెల్‌కు వెళ్లవచ్చని నివేదిక తెలిపింది. కాగా వొడాఫోన్ ఐడియాకు అత్యధికంగా ఎజిఆర్ బకాయిలు ఉన్నాయి. ఈ టెలికాం కంపెనీ ఇంకా ప్రభుత్వానికి రూ.50,400 కోట్లు చెల్లించాల్సి ఉంది. దీనిలో రూ.7,854 కోట్లు చెల్లించింది. ఇక భారతి ఎయిర్‌టెల్ విషయానికొస్తే రూ.26 వేల కోట్లు బకాయిలను చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.18 వేల కోట్లు చెల్లించింది. రిలయన్స్ జియో 2016 తర్వాత కంపెనీని ప్రారంభించింది, అందువల్ల ఈ సంస్థ ఎజిఆర్‌తో పెద్దగా ప్రభావితం కాలేదు. ఈ సంస్థ రూ.195 కోట్లు చెల్లించింది. ఎజిఆర్ విషయంలో కోర్టు నిర్ణయం కోసం టెలికాం కంపెనీలు చాలా కాలంగా ఎదురుచూశాయి. ఇప్పుడు పదేళ్లలో బకాయిలు చెల్లించాలని తీర్పు రావడంతో సంస్థలు తదుపరి చర్యలు చేపట్టాయి.

మసకబారిన నియామకాలు

15 ఏళ్లలో ఎప్పుడూ ఇలా లేదు : సర్వే

న్యూఢిల్లీ : కరోనా వైరస్, లాక్‌డౌన్ కారణంగా దేశీయంగా నియామకాలు 15 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా పడిపోయాయని సర్వే వెల్లడించింది. అంతే కాదు, ఈ సంక్షోభం మరికొన్ని నెలలు కొనసాగుతుందని సర్వే చెప్పింది. కేవలం 3 శాతం కంపెనీలు మాత్రమే వచ్చే మూడు నెలల్లో నియామకాలకు ప్లాన్ చేస్తున్నట్టు 800 సంస్థల యాజమాన్యాలు తెలిపాయి. మ్యాన్‌పవర్ గ్రూప్ ఎంప్లాయ్‌మెంట్ అవుట్‌లుక్ సర్వే ప్రకారం, ఈ ఏడాది చివరి త్రైమాసికంలో నియామకాల విషయమై దేశ వ్యాప్తంగా 813 సంస్థలు పాల్గొన్నాయి. దీనిలో 7 శాతం సంస్థలు మాత్రమే పేరోల్స్‌లో పెరుగుదల సంకేతాలు ఇవ్వగా, 3 శాతం తగ్గిస్తామని చెప్పాయియ 54 శాతం యథాతథ స్థితిని అంచనా వేశాయి. వాస్తవానికి, 800 మందికి పైగా ఉద్యోగులపై నిర్వహించిన ఒక సర్వేలో, కేవలం మూడు శాతం కంపెనీలు మాత్రమే రాబోయే మూడు నెలల్లో కొత్త వారిని నియమించుకునే ఉద్దేశాన్ని వ్యక్తం చేశాయి. సర్వే ప్రకారం, మధ్య తరహా సంస్థలు కొంత పెరుగుతాయని, పెద్ద సంస్థల్లో తక్కువ ఉద్యోగాలు ఉంటాయని భావిస్తున్నారు. కరోనా సంక్షోభం కారణంగా కంపెనీలు తమ శ్రామిక శక్తిని తగ్గించాయి. అయితే ప్రస్తుత డిమాండ్ కారణంగా నియామకాలు ఉంటాయని మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ గులాటి అన్నారు.

72% కార్పొరేట్ రంగం రుణాలపై ఎఫెక్ట్

కోవిడ్19తో దెబ్బతిన్న రంగాలపై కెవి కామత్ నివేదిక

న్యూఢిల్లీ: కోవిడ్ 19 కారణంగా దాదాపు రూ.37.72 లక్షల కోట్ల బ్యాంకింగ్ రంగం రుణాలు ప్రభావితమయ్యాయని కెవి కామత్ కమిటీ గుర్తించింది. మొత్తం కార్పొరేట్ రంగం రుణాలు రూ. 52.59 లక్షల కోట్లలో ఇది 72 శాతం ఉంటుందని కమిటీ పేర్కొంది. ఈ నిపుణుల కమిటీని ఆర్‌బిఐ (భారతీయ రిజర్వు బ్యాంక్) నియమించింది. కోవిడ్ 19 కారణంగా ప్రభావితమైన రంగాల వారీగా ఆర్థిక అంశాల నివేదికను రూపొందించాలని ఆగస్టు 6న ఈ కమిటీని నియమించారు. ఈ కమిటీ నివేదిక ప్రకారం, మొత్తం కార్పొరేట్ రుణంలో రూ.15.52 లక్షల కోట్ల రుణం అంటే 29.4 శాతం మాత్రమే కరోనా మహమ్మారి వల్ల ప్రభావితమైంది. మరో రూ.22.20 లక్షల కోట్లు రుణం అంటే 42.1 శాతం కరోనా వైరస్ కారణంగా ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అత్యంత బలహీనంగా ఉన్న ఈ రంగాలకు సహాయం అవసరమని నివేదిక పేర్కొంది. ఈ రూ.22.02 లక్షల కోట్లు రుణంలో ఎన్‌బిఎఫ్‌సి (నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ) రంగానికి రూ.7.98 లక్షల కోట్లు రుణం, విద్యుత్ రంగంలో రూ.5.69 లక్షల కోట్లు, స్టీల్ రంగంలో రూ.2.66 లక్షల కోట్లు, రియల్ ఎస్టేట్‌లో రూ.2.29 లక్షల కోట్లు, నిర్మాణ రంగం రూ.1.03 లక్షల కోట్లు ఉంది.

19 వరకు దీపక్ కొచ్చర్‌కు ఇడి కస్టడీ



ముంబై : ఐసిఐసిఐ బ్యాంక్ మాజీ సిఇఒ చందా కొచ్చర్ భర్త దీపక్ కొచ్చర్‌ను ఈనెల 19 వరకు ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) కస్టడీకి తరలించారు. సోమవారం అరెస్టు చేసిన అతన్ని పిఎంఎల్‌ఎ రిమాండ్ కోసం (మనీలాండరింగ్ నిరోధక చట్టం) ప్రత్యేక కోర్టు ఎదుట హాజరుపర్చారు. దీపక్‌ను 14రోజులపాటు తమ కస్టడీకి ఇవ్వాలని ఇడి కోర్టును కోరింది. ఐసిఐసిఐ బ్యాంక్– వీడియోకాన్ కేసులో దీపక్ కొచ్చర్‌ను ఇడి అరెస్టు చేసింది. వీడియోకాన్ ఇండస్ట్రీస్‌తో డీలింగ్‌పై దర్యాప్తు జరిపిన తర్వాత వ్యాపార వేత్త దీపక్ కొచ్చర్‌ను ఇడి అదుపులోకి తీసుకుంది. చందా కొచ్చర్ సిఇఒగా ఉన్నప్పుడు నిబంధనలు ఉల్లంఘించి వీడియో కాన్‌కు పెద్ద మొత్తంలో రుణం మంజూరు చేసిన కేసులో సిబిఐ నేరపూరిత కుట్ర, మోసం కేసును దాఖలు చేసింది. వీడియోకాన్ గ్రూప్ కంపెనీలకు రూ.3,250కోట్ల మంజూరు చేసిన కేసులో కొచ్చర్ జంట ప్రధాన నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ గ్రూప్ వేణుగోపాల్ ధూత్, ఇతరులపై దర్యాప్తు జరిపి మనీ లాండరింగ్ కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు తీసుకుంది.

క్వార్టర్స్‌లో సెరెనా, థిమ్

అజరెంకా, మెద్వెదేవ్ ముందుకు, యూఎస్ ఓపెన్

న్యూయార్క్: ప్రతిష్టాత్మకమైన యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో మూడో సీడ్ సెరెనా విలియమ్స్, మాజీ నంబర్‌వన్ విక్టోరియా అజరెంకా (బెలారస్) మహిళల సింగిల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లారు. ఇక పురుషుల సింగిల్స్‌లో రెండో డొమినిక్ థిమ్ (ఆస్ట్రియా), మూడో సీడ్ సీడ్ డానిల్ మెద్వెదేవ్ (రష్యా) ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచుల్లో జయకేతనం ఎగుర వేశారు. కాగా, ఆరో సీడ్ బెర్రెటిని (ఇటలీ)నాలుగో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. మహిళల సింగిల్స్‌లో 16వ సీడ్ ఎలిసె మెర్టెన్స్ (బెల్జియం) క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. ఇక రెండో సీడ్ సోఫియా కెనిన్ (అమెరికా) ప్రిక్వార్టర్ ఫైనల్లోనే ఓటమి చవిచూసింది. పురుషుల సింగిల్స్‌లో పదో సీడ్ ఆండ్రి రుబ్లేవ్ (రష్యా) క్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. పురుషుల సింగిల్స్‌లో అగ్రశ్రేణి క్రీడాకారులు జ్వరేవ్, థిమ్, మెద్వెదేవ్, షపొవలావ్ (కెనడా) తదితరులు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. మహిళల విభాగంలో మూడో సీడ్ సెరెనా, నాలుగో సీడ్ సెరెనా విలియమ్స్‌లు టైటిల్ ఆశలను సజీవంగా ఉంచుకున్నారు. మిగతా అగ్రశ్రేణి క్రీడాకారిణిలందరూ క్వార్టర్ ఫైనల్‌కు చేరకుండానే ఇంటిదారి పట్టారు. కాగా, పురుషుల సింగిల్స్‌లో టాప్ నొవాక్ జకోవిచ్ (సెర్బియా) అనూహ్య పరిణామాల మధ్య టోర్నీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన విషయం తెలిసిందే. జకోవిచ్ కొట్టిన ఓ బంతి అంపైర్‌కు తగలడంతో అతనిపై అనర్హత వేటు వేశారు. దీంతో జకోవిచ్ ప్రిక్వార్టర్ ఫైనల్ దశలోనే ఇంటిదారి పట్టక తప్పలేదు.

చెమటోడ్చిన సెరెనా

మహిళల సింగిల్స్‌లో అగ్రశ్రేణి క్రీడాకారిణి సెరెనా ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో చెమటోడ్చక తప్పలేదు. గ్రీక్‌కు చెందిన 15వ సీడ్ మరియా సక్కారితో జరిగిన పోరులో సెరెనా 6–3, 6–7, 6–3తో విజయం సాధించింది. తొలి సెట్‌లో సెరెనా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఆడుతూ లక్ష్యం దిశగా సాగింది. ఇదే క్రమంలో అలవోకగా సెట్‌ను సాధించింది. కానీ, తర్వాతి సెట్‌లో సెరెనాకు గట్టి పోటీ తప్పలేదు. టైబ్రేకర్ వరకు వెళ్లిన పోరులో ప్రత్యర్థి విజయం సాధించింది. అయితే కీలకమైన మూడో సెట్‌లో సెరెనా మళ్లీ పుంజుకుంది. ప్రత్యర్థిని హడలెత్తిస్తూ సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి క్వార్టర్ ఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. మరో పోటీలో రెండో సీడ్ సోఫియా కెనిన్‌కు చుక్కెదురైంది. ఎలిసె మెర్టెన్స్‌తో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో కెనిన్ ఓటమి పాలైంది. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన మెర్టెన్స్ 6–3, 6–3తో కెనిన్‌ను చిత్తు చేసి ముందంజ వేసింది. మరో ప్రిక్వార్టర్ ఫైనల్లో విక్టోరియా అజరెంకా విజయం సాధించింది. చెక్ క్రీడాకారిణి కరోలినా ముచోవాతో జరిగిన పోరులో అజరెంకా జయకేతనం ఎగుర వేసింది.

ఎదురులేని థిమ్

ఇక పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్ డొమినిక్ థిమ్ టైటిల్ దిశగా దూసుకెళుతున్నాడు. ప్రిక్వార్టర్ ఫైనల్లో థిమ్ అలవోక విజయం సాధించాడు. కెనడా ఆటగాడు అగర్‌తో జరిగిన పోరులో 7–5, 6–1, 6–1తో జయకేతనం ఎగుర వేశాడు. మరో పోటీలో మూడో సీడ్ మెద్వెదేవ్ కూడా సునాయాస విజయంతో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. అమెరికా ఆటగాడు ఫ్రాన్సెస్‌తో జరిగిన మ్యాచ్‌లో మెద్వెదేవ్ 6–4, 6–1, 6–0తో జయభేరి మోగించాడు. మరో ప్రిక్వార్టర్ ఫైనల్లో రుబ్లేవ్ 4–6, 6–3, 6–3, 6–3తో బెర్రెటినిని చిత్తు చేసి ముందంజ వేశాడు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ నోటీసులు మరియు వివరాలు మా వెబ్‌సైట్ : www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు నోటీస్ నెం. B/E.29/OP/BZA/e-టెండర్ నోటీస్-05/2020-21
తేదీ: 07.09.2020

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ పని కొరకు తేదీ: 01.10.2020న 15.00 గం.ల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1 టెండరు నం.& తేదీ: B/E.29/OP/Tenders/2020-21/08, తేదీ: 07.09.2020. పని పేరు: రెండు సంవత్సరముల సమయం కొరకు సబ్సిడైజ్డ్ భోజనం/ఆహారం, లోకో పైలెట్ల కొరకు లెనిన్ విజయవాడ మరియు కొండపల్లి వద్ద గార్డ్‌లకు మరియు ETTC/BZA కొరకు లెనిన్‌తో కలుపుకొని రన్నింగ్ రూమ్ నిర్వహణ యొక్క బిట్ సోర్సింగ్.

క్ర.సం.2 టెండరు నం.& తేదీ: B/E.29/OP/Tenders/2020-21/09, తేదీ: 07.09.2020. పని పేరు: రెండు (02) సంవత్సరముల సమయం కొరకు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ నందు విజయవాడ మరియు రాయనపాడు వద్ద ఇసుక నింపుటతో కలుపుకొని లోకోమోటివ్ నందు నదీ తీర ఇసుక సరఫరా మరియు స్టాండర్డ్స్ యొక్క అప్రమత్తత.

క్ర.సం.1 టెండర్ విలువ: రూ. 54701548.00 కాంట్రాక్ట్ సమయం: 2సంవత్సరములు, ఐమానా: రూ. 4,23,500/- టెండర్ ఫారం ధర: రూ. 10,000/-, మూసివేత తేదీ: 01.10.2020

క్ర.సం.2 టెండర్ విలువ: రూ. 17658867.04 కాంట్రాక్ట్ సమయం: 2సంవత్సరములు, ఐమానా: రూ. 2,38,300/- టెండర్ ఫారం ధర: రూ. 5,000/-, మూసివేత తేదీ: 01.10.2020

బాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏదేని మార్పులు/సవరణను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" ను దర్శించవలసిందిగా కోరబడుతున్నారు.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్)
TRS(O), విజయవాడ.

ఓపెన్ ఇ-టెండరు నోటీస్ నెం. DRM/Works/BZA/21/2020
తేదీ: 08.09.2020

భారత రాష్ట్రపతి తరపున 15:00 గం.ల వరకు మరియు ప్రతిదానికి ఎదురుగా తెలియజేయబడిన తేదీన దిగువ సంతకముదారు దిగువ పనులకు ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.1 టెండరు నం. & తేదీ: E-05-TM-2020 పని వివరములు, పని పేరు PQRS యొక్క POH కు సంబంధించిన క్రెన్లు మరియు ట్రాక్ మిషన్ మెకానికల్ జాబ్ పనుల కొరకు మరమ్మత్తులు. పని పూర్తి చేయవలసిన సమయం: 24 (ఇరవై నాలుగు) నెలలు, టెండర్ విలువ: రూ. 3,02,12,114/-, ఐమానా: 3,01,100/- టెండర్ డాక్యుమెంట్ ధర: రూ. 10,000/-, మూసివేత తేదీ: 01.10.2020

బాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏదేని మార్పులు/సవరణను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" ను దర్శించవలసిందిగా సూచించబడుతున్నారు.

డిప్యూటి చీఫ్ ఇంజనీర్/TM/Lines, విజయవాడ
A1047

తదుపరిగా టెండరు షరతులు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కొరకు వెబ్‌సైట్: http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.

SOUTH INDIAN Bank
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
ప్రాంతీయ కార్యాలయము, హైదరాబాద్, నం. 157/6, 1వ అంతస్తు, చాయ్ కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సికింబిలేక్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500009.

(రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయదమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 సంబంధి రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద తేదీ: 04.01.2020తో జారీ చేసిన డిమాండు నోటీసు ప్రకారం రుణగ్రహీత: శ్రీ ఇసిఎస్ ఆర్ జైన్ తండ్రి రమేష్ కుమార్, ప్రొప్రైటర్-మెస్సర్స్ క్రౌన్ మెటల్ మాన్యుఫాక్చరింగ్, ఫ్లాట్ నం. 306/ఎ, 3వ అంతస్తు, మినెర్వా కాంప్లెక్స్, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003 మరియు హామీదారు: శ్రీమతి ఆరతి జైన్ భర్త శ్రీ ఇసిఎస్ ఆర్ జైన్ ఇరువురి నివాసం: ఇ.నం. 2-3-450, ఫ్లాట్ నం. 303, శ్రీ సాయి రెసిడెన్సీ, గయాత్రీనగర్ కాలనీ, ఎంజి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం రూ. 2,96,79,268.40 (రూపాయలు రెండు కోట్ల తొంభై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల రెండు వందల అరవై ఎనిమిది మరియు పైసలు నలభై మాత్రమే) తదుపరి వడ్డీ మరియు వ్యయములతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీతలు రుణ బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అనిశీ సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలుపబడిన ఆస్తులను ఈ క్రింది సంతకందారు 05.09.2020న లాంఛనప్రాయముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తము తేదీ: 04.09.2020 నాటికి రూ. 3,23,67,169.17 (రూపాయలు మూడు కోట్ల ఇరవై మూడు లక్షల అరవై ఏడు వేల నూట అరవై తొమ్మిది మరియు పైసలు పదిహేడు మాత్రమే) మరియు వడ్డీ & వ్యయముల క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8లోని సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

ఆస్తి వివరణ
ఎస్ఆర్ఓ శేరిలింగంపల్లి వద్ద సేల్ డీడ్ నం. 4279/2018, తేదీ: 12.06.2018లో మరింత నిర్దిష్టంగా తెలుపబడి ఉండి శ్రీ ఇసిఎస్ ఆర్ జైన్ పేరున ఉండి రంగారెడ్డి జిల్లా, జహీరాబాద్‌ఎంసి, శేరిలింగంపల్లి మండలం, శేరిలింగంపల్లి గ్రామ వద్ద సర్వే నం. 11/భాగములోని 1096.57 చదరపు గజాల భూమిలో 100 చదరపు గజాల భూమి అవిభాజ్యవాటాతోపాటు "సెవెన్ హిల్స్"గా పిలువబడే భవనములోని 3వ అంతస్తులో 4400 చదరపు అడుగుల కట్టుబడి ప్రదేశము (కామన్ ఏరియా మరియు సర్వ్-సెల్లర్/సెల్లర్ ఫ్లోర్‌లో రెండు కార్ పార్కింగ్‌తో సహా) కలిగి ఉండి సదరు పూర్తైన నివాసపు యూనిట్ నం. 301 యాజమాన్య. సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.
మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 10' నాలా, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి అపార్ట్‌మెంట్

తేదీ: 05.09.2020
ప్రదేశం: హైదరాబాద్
చీఫ్ మేనేజర్
అధీకృత అధికారి

GAYATRI
GAYATRI PROJECTS LIMITED
Regd.& Corp.Office: 6-3-1090, B-1, TSR Towers, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-500082, T.G., India.
Tel: +91 40 23310330 / 4284 / 4296, Fax: +91 40 2339 8435
E mail: cs@gayatri.co.in Web: www.gayatri.co.in
CIN : L99999TG1989PLC057289

31వ వార్షిక సాధారణ సమావేశము మరియు ఇ-ఓటింగ్ యొక్క నోటీసు

ఇందుమూలంగా తెలియజేయనది ఏమనగా గాయత్రీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (కంపెనీ)ల 31వ వార్షిక సాధారణ సమావేశము ('AGM')ను AGM నోటీసులో తెలిపినట్లు వ్యాపార లావాదేవీలు ముగించుటకు రెండు పద్ధతులలో అనగా వీడియో కాన్ఫరెన్సింగ్ (VC సదుపాయము)/ఇతర ఆడియో-వీడియో సాధనాలు ('OAVM') ద్వారా మాత్రమే 29 సెప్టెంబర్, 2020, మంగళవారము మ. 12.00 గంటలకు (IST) నిర్వహించబడును.

కార్పొరేట్ మంత్రిత్వ శాఖ ద్వారా తేది: ఏప్రిల్ 8, 2020, ఏప్రిల్ 13, 2020 మరియు మే 5, 2020 (ఇకముందు MCA సర్క్యులర్‌గా పిలువబడును) జారీ చేసినట్లుగా సాధారణ సర్క్యులర్ల ప్రకారం మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వారి సర్క్యులర్ తేది మే 12, 2020 ('SEBI సర్క్యులర్') ప్రకారం కంపెనీ యొక్క ఆర్థిక సంవత్సరం 2019-20 (వార్షిక రిపోర్టు) కంపెనీ యొక్క వార్షిక రిపోర్టుతో పాటు 31వ AGM నోటీసును కంపెనీ/రిజిస్ట్రార్ మరియు ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ('RTA'), KFin టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నమోదైన సభ్యుల ఇ-మెయిల్ చిరునామాలకు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా సెప్టెంబర్ 07, 2020 సోమవారము నాటికి పంపడమైనది. MCA సర్క్యులర్లు మరియు SEBI సర్క్యులర్లు ప్రకారం అవసరమైన వార్షిక రిపోర్టు భౌతిక కాపీలను కూడా పంపుతున్నాము.

కంపెనీ యొక్క వార్షిక రిపోర్టుతో పాటు AGM నోటీసు ఇ-కాపీ, కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.gayatri.co.in /pdf/yrly/AR%20GPL-2019-20.pdf వద్ద లభ్యమగును మరియు స్టాక్ ఎక్స్ఛేంజీలు అయిన బిఎస్ఇ లిమిటెడ్ ('BSE') మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ('NSE') యొక్క వెబ్‌సైట్లు అనగా www.bseindia.com and www.nseindia.comలోని సంబంధిత సెక్షన్ నుండి అనుసంధానము చేసుకొనవచ్చును. AGM నోటీసు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ ('CDSL') వారి వెబ్‌సైట్ www.evotingindia.com వద్ద కూడా లభ్యమగును.

రిమోట్ ఇ-ఓటింగ్:
కంపెనీలు (నిర్వహణ మరియు పరిపాలన) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవబడు కంపెనీల చట్టం, 2013 (చట్టం)లోని సెక్షన్ 108 క్రింద మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 క్రింద మరియు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేయబడిన సాధారణ సమావేశములపై సెక్రటేరియల్ స్టాండర్డ్ ('SS-2') ప్రకారం సమయానుసారముగా సవరిస్తూ కంపెనీ యొక్క సభ్యులకు AGM సమయములో మరియు AGMకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయమును ఏర్పాటు చేసి AGM యొక్క వ్యాపార లావాదేవీలను ముగించును. ఈ సదుపాయము కొరకు కంపెనీ వారు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా ఓటు వేయుటకు CDSLను నియమించినారు.

AGM యొక్క నోటీసులో తెలిపినట్లుగా రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క వివరణాత్మక నిబంధనలు ఈ క్రింది విధముగా ఉన్నవి. సభ్యులను కోరడమేమనగా ఈ క్రింది వాటిని గమనించగలరు.

ఎ. రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయము ఈ క్రింద తెలిపిన సమయములలో లభ్యమగును.
రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క ప్రారంభం: సెప్టెంబర్ 26, 2020, శనివారము ఉ. 9.00 గంటల నుండి (IST)
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు: సెప్టెంబర్ 28, 2020, సోమవారము సా. 5.00 గంటల వరకు (IST)
అటు తరువాత CDSL ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యుల్ పని చేయదు మరియు నిర్ణీత తేది & సమయం తరువాత ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటు వేయుటకు సభ్యులను అనుమతించరు.

బి. సభ్యుల యొక్క ఓటు హక్కు వారి షేర్‌పై కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఇక్విటీ షేర్ క్యాపిటల్‌పై సెప్టెంబర్ 22, 2020 (కటాఫ్ తేది) మంగళవారము నాటికి సమాంతరముగా చెల్లించబడును. రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయము సమావేశము